క్లుప్తంగా

మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ


మల్లికార్జున

ధర్మవరం అర్బన్: ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున శనివారం బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిషనర్‌కు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యాలయంలోని పలు రికార్డులను ఆయన పరిశీలించారు. పట్టణంలో పరిశుభ్రతతోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తానని కమిషనర్ పేర్కొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రూరల్ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ మోహన్ సూచించారు. శనివారం ఎరుకులవాండ్లపల్లిలో ఉన్న హరీష్ పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఎస్ కిరణ్ విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు వాడరాదన్నారు. గంజాయి, డ్రగ్స్ ఎవరైనా తీసుకుంటుంటే తన నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే విద్యార్థులకు ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే 100, 1930 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రామకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సేవలు ప్రశంసనీయం


మాట్లాడుతున్న సత్యనారాయణమూర్తి

పుట్టపర్తి: పట్టణంలో రెండు రోజులుగా జరుగుతున్న పర్తియాత్రలో ఎస్ఎస్ఎస్ వలంటీర్లు అందించిన సేవలు ప్రశంసనీయమని సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. పర్తియాత్ర ముగింపు సందర్భంగా చిత్రావతి రోడ్డులోని హారతిఘాట్ వద్ద ఎన్ఎస్ఎస్ వలంటీర్ల అభినందన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సత్యసాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కేశవరావు, వైస్ ప్రిన్సిపాల్ జయప్ప, నోడల్ అధికారి రంగానాయకులు, టీం లీడర్ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నూతన బస్సులు ప్రారంభం


ఆర్టీసీ బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటప్రసాద్

కదిరి అర్బన్: స్థానిక ఆర్టీసీ డిపోలో శనివారం 2 రెండు నూతన ఆర్టీసీ బస్సులను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని, ప్రతి ఒక్కరూ ఆర్టీసీలో ప్రయాణించాలన్నారు. కార్యక్రమంలో డీఎం మైనోద్దీన్, అసిస్టెంట్ డిపో మేనేజర్ హరిత, రామకృష్ణ, ఎన్ఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీరమణ, బైరిశెట్టి, ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఏపీడీకి ఘన వీడ్కోలు


రిహానాబేగంను సన్మానిస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: స్థానిక డ్వామా కార్యాలయంలో కదిరి క్లష్టర్ ఏపీడీగా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన రిహానా బేగంను శనివారం ఘనంగా సన్మానించారు. డ్వామా పీడీ విజయప్రసాద్, ఏపీడీ రమేష్‌బాబుతో పాటు పలువురు సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు రిహానా బేగం సేవలను కొనియాడారు.

ఎన్పీకుంట: స్థానిక తహసీల్దార్ కార్యాలయ అటెండర్ కె.మత్తయ్య సేవలు అమూల్యమని తహసీల్దార్ నరేంద్రకుమార్ అన్నారు. కె.మత్తయ్య ఉద్యోగ విరమణను పురస్కరించుకొని శనివారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది మత్తయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఈఓఆర్డీ మనోహర్, ఆర్ఐ శ్రీధర్, వీఆర్ఓలు కిష్టప్ప, రఘు, చంద్రశేఖర్‌రెడ్డి, వీఆర్ఏలు రూప, రమణ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిగురిస్తున్న ఆశలు

- వర్షం రాకతో ఖరీఫ్ పంటలు కళకళ
- ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతుల సన్నద్ధం


వర్షం రాకతో కనగానపల్లి మండలం తరగకుంట వద్ద పచ్చదనం సంతరించుకున్న వేరుశనగ పంట


కుర్లపల్లి వద్ద మెట్టభూమితో ప్రత్యామ్నాయి పంటగా కంది సాగు చేస్తున్న రైతు

కనగానపల్లి: ఖరీఫ్ ప్రారంభంలో రెండు నెలల పాటు వర్షాలు లేక మోడుబారిన రైతుల ముఖాలు వర్షాల రాకతో మళ్లీ చిగురిస్తున్నాయి. దీంతో పాటు ఖరీఫ్‌లో ముందస్తుగా సాగుచేసిన పంటలు కూడా మళ్లీ పచ్చదనాన్ని కప్పుకొంటున్నాయి. రాప్తాడు నియోజకవర్గంలో ఏటా ఖరీఫ్‌లో సుమారు 75 వేల హెక్టార్లలో పంటలు సాగు చేస్తారు. అయితే ఈ ఏడాది జూన్ మొదటి వారం నుంచి ఆగస్టు 15 వరకు పెద్దగా వర్షాలు పడలేదు. దీంతో రైతులు మెట్ట పొలాల్లో వేరుశనగతో పాటు ఇతర పంటల సాగు చేయటం కష్టంగా మారింది. దీనివల్ల నియోజక వర్గంలోని చాలా మండలాల్లో పంటల సాగు విస్తీరణం చాలా వరకు తగ్గిపోయింది. ముందస్తుగా సాగుతో పాటు బోరుబావుల కింద కొంతమంది రైతులు పంటలు సాగుచేశారు. నియోజవర్గవ్యాప్తంగా ఇప్పటి వరకు 35 వేల హెక్టార్ల వరకు పంటలు సాగైనట్లు వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

వర్షం రాకతో ఖరీఫ్ పంటలకు ప్రాణం..

గత పదిహేను రోజులుగా నియెజకవర్గ వ్యాప్తంగా వర్షాలు బాగా కురుస్తుండటంతో ఎండుముఖం పట్టిన పంటలు మళ్లీ ప్రాణం పోసుకుంటున్నాయి. నియోజకవర్గంలోని రాప్తాడు, ఆత్మకూరు, కనగానపల్లి, రామగిరి మండలాల్లో సాగుచేసిన వేరుశనగతో పాటు కంది, ఆముదం పంటలు పచ్చదనం కప్పుకొని కళకళాడుతున్నాయి. వర్షాభావం వల్ల పంటలు వేపుగా పెరగకున్నా పంట దిగుబడులైన కొంతమేర వస్తే పెట్టుబడులైనా అందుతాయని పలువురు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యామ్నాయం వైపు.. రైతుల చూపు..

ఖరీఫ్‌లో వర్షాలు ఆలస్యంగా రావటంతో వేరుశనగ పంట సాగుచేయలేని రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో రైతులు ప్రత్యామ్నాయ పంటలుగా కంది, అలసంద, ఉలువ, కొర్ర, జొన్న వంటి పంటలు సాగు చేస్తున్నారు. ఇందుకోసం రైతులు విత్తనాలు, ఎరువులను సిద్ధం చేసుకుంటున్నారు. కాగా ప్రభుత్వం కూడా వ్యవసాయ శాఖ ద్వారా ప్రత్యామ్నాయ పంటల సాగుకు సబ్సిడీ ధరతో రైతులకు విత్తనాలు అందిస్తామని ప్రకటించింది. కాని వాటి పంపిణీ ఆలస్యమవుతుండటంతో కొంతమంది రైతులు బయట మార్కెట్లో తెచ్చుకొని పంటలు సాగు చేస్తున్నారు.

సబ్సిడీ ధరతో విత్తనాలు అందిస్తాం

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకొనే రైతులకు వ్యవసాయ శాఖ ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందిస్తుంది, ఇందుకోసం రైతులు స్థానిక రైతు సేవా కేంద్రాల్లో పేర్లు రిజిస్టేషన్ చేయించుకోవాలి. ఉలవలు. జొన్నలు, పెసలు, అలసంద, కొర్ర విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాం.

– కృష్ణయ్య, ఏడీఏ, ధర్మవరం డివిజన్

ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు అందించాలి



ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితుల చాలా మంది రైతులు ఇంకా పంటలు సాగు చేయలేదు. ఆలస్యంగా వచ్చిన వర్షాలకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని ఆలోచిస్తున్నాం. ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రభుత్వం సబ్సిడీతో రైతులకు విత్తనాలు అందించాలి. వీటిని సకాలంలో పంపిణీ చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.

– వెంకటరాముడు, రైతు, తగరకుంట

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

అమడగూరు: వినాయకచవితి వేడుకల్లో భాగంగా వినాయక విగ్రహా ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్ఐ వెంకటనారాయణ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో విగ్రహ ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకూ జరిగే అన్ని కార్యక్రమాల వివరాలను తెలియజేయాలని తెలిపారు. అనుమతి లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేసుకుని ఏదైనా ఘర్షణలు, ప్రమాదాలు జరిగితే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

నల్లమాడ సీఐగా నరేంద్రరెడ్డి



నల్లమాడ: స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐగా వై. నరేంద్రరెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన రాజేంద్రనాథ్ యాదవ్ కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్‌కు బదిలీ అయ్యారు. నూతన సీఐకు సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, పలువురు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

బీసీ సంఘం మండలాధ్యక్షుడిగా మల్లికార్జున

తనకల్లు: బీసీ సంక్షేమ సంఘం మండల నూతన అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మల్లికార్జున ఎంపికయ్యాడు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నామాల శంకర్ నుంచి నియామకపు పత్రం అందినట్లు ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మల్లికార్జున పేర్కొన్నారు.

సత్యసాయి కార్మికుల వినూత్న నిరసన


బత్తలపల్లిలో చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలుపుతున్న కార్మికులు


ఉరికి వేలాడుతూ నిరసన తెలుపుతున్న కార్మికులు

బత్తలపల్లి: తమ సమస్యలు తీర్చాలని కోరుతూ సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు శనివారం చెవిలో పూలు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతసాగరం సత్యసాయి వాటర్ పంపు హౌస్ వద్ద మండలంలో పని చేస్తున్న సత్యసాయి కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి సత్యసాయి తాగునీటి పథకంలో పని చేస్తున్నా ఇప్పటికీ తమకు ఉద్యోగ భద్రత లేదన్నారు. గత ఆరు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని, ఈఎస్ఐ, ఈపీఎఫ్ డబ్బులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి జగన్ మారుతి, బాషా, షేక్ మహబూబ్‌బాషా, అనంతయ్య, మురుగేష్, రామ్మోహన, జయరాము, సద్గురు, నరసింహులు, కేశవ, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి: తమ సమస్యలు తీర్చాలని కోరుతూ స్థానిక మద్దులచెర్వు తాగునీటి సంపు వద్ద కార్మికులు శనివారం పదో రోజూ సమ్మె కొనసాగించారు. ఆరు నెలలుగా జీతాలు ఇవ్వక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. కార్మిక సంఘం నాయకులు ఎం.సతీష్, కే.పెద్దఓబిలేసు, పీ.తిరుపాల్, కే.చిన్న ఓబిలేసు, ఎ.నాగార్జున, ఓబిరెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం పదో రోజూ కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు ఉరికి వేలాడుతూ నిరసన చేపట్టారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వేతనాలు మంజూరు చేయాలని వారు కోరారు.

సోలార్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి


ఏఐటీయూసీ జెండా ఆవిష్కరిస్తున్న వేమయ్యయాదవ్

ఎన్పీకుంట: సోలార్ పవర్ ప్లాంట్‌లోని అనుబంధ కంపెనీల్లో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయుసీ జిల్లా గౌరవాధ్యక్షుడు వేమయ్యయాదవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రానికి సమీపంలోని కొత్తరోడ్డు వద్ద శనివారం ఆయన ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సోలార్ కార్మికులు, నాయకులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ సోలార్ పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు అరకొర పరిహారం చెల్లించారన్నారు. పవర్‌ప్లాంట్ ఏర్పాటైతే మండలంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని భావిస్తే చివరికి సెక్యూరిటీ గార్డు, వాచ్‌మెన్ ఉద్యోగాలిచ్చారని, వాటికి కూడా భద్రత లేదన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత స్థానిక నాయకులు సెక్యూరిటీ గార్డుల ఉద్యోగాలను సైతం అమ్ముకుంటున్నారని విమర్శించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి లియాఖత్, ఏఐటీయూసీ నాయకులు ఇలియాజ్ అలీ, మధునాయక్, సీపీఐ నాయకులు అమీర్ బాషా, సూర్యనారాయణరెడ్డి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జీవించండి


గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ శ్యామరావు

ముదిగుబ్బ: గ్రామంలో గొడవలకు దిగకుండా ప్రశాంతంగా జీవనం సాగించాలని రూరల్ సీఐ శ్యామరావు, పట్నం ఎస్ఐ నరసింహుడు ప్రజలకు సూచించారు. శనివారం వారు నాగారెడ్డిపల్లిలో పర్యటించారు. ఈసందర్భంగా గ్రామస్తులతో సమావేశమై పలు సూచనలు చేశారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. వినాయక చవితి వేడుకల నిర్వహణపై సూచనలు చేశారు.

రేపు వైఎస్సార్ వర్ధంతి

పుట్టపర్తి టౌన్: బుక్కపట్నంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద సోమవారం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత రాచంరెడ్డి భాస్కరరెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

ఆర్టీసీ సిబ్బందికి సన్మానం


ఆర్టీసీ సిబ్బందిని సన్మానిస్తున్న ఈఓ రవీంద్రరాజు

నల్లచెరువు: శ్రావణమాసం సందర్భంగా పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి క్షేత్రానికి ప్రత్యేక సర్వీసులు నడపడంతో ఆర్టీసీ సిబ్బందిని ఆలయ అధికారులు శనివారం ఘనంగా సన్మానించారు. ఆర్టీసీ అధికారులు ఆలయం వద్ద ఒక సూపర్‌వైజర్, ఇద్దరు వలంటీర్లను ఏర్పాటు చేశారు. భక్తులకు సహకరించిన కదిరి ఆర్టీసీ డీఎం మైనుద్దీన్, అసిస్టెంట్ మేనేజర్ హరిత, ఆర్ఎస్ సుబ్బయ్య సూపర్‌వైజర్ ఉత్తన్న, వలంటీర్లకు ఆలయ ఈఓ రవీంద్రరాజు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆర్టీసీ సిబ్బందిని శనివారం శాలువాతో ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు


సంజీవరాజును సన్మానిస్తున్న తోటి ఉద్యోగులు

పుట్టపర్తి: ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తేనే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని వక్తలు పేర్కొన్నారు. బుక్కపట్నం పంచాయతీ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సంజీవరాజు ఉద్యోగ విరమణ చేయడంతో శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా వక్తలు సంజీవరాజు సేవలను కొనియాడారు. అనంతరం సంజీవరాజు దంపతులను శాలువాలు, పూలమాలలో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగలక్ష్మి కత్తెరాజు, మండల పరిషత్, పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి


ఎన్పీకుంటలో కాలనీ వాసుల సమస్యలపై ఆరా తీస్తున్న తహసీల్దార్, ఎస్ఐ

ఎన్పీకుంట: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ నరేంద్రకుమార్, ఎస్ఐ శ్రీధర్ ఎస్సీకాలనీ వాసులకు సూచించారు. స్థానిక ఇందిరానగర్ కాలనీలోని ఆర్డీటీ స్కూల్ నందు శనివారం తహసీల్దార్ అధ్యక్షతన సివిల్ రైట్స్‌డే నిర్వహించారు. అధికారులు కాలనీవాసులతో సమస్యలపై ఆరా తీశారు. పక్కాగృహాలు, సీసీరోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల భవనం నిర్మించాలని కాలనీ వాసులు అధికారులను కోరారు.

బత్తలపల్లి: చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్ అన్నారు. శనివారం గంటాపురం ఎస్సీకాలనీలో ఆర్డీటీ కమ్యూనిటీ హాల్‌లో ఎస్ఐ శ్రీనివాసులు అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, ప్రతి ఒక్కరూ పిల్లలను బాగా చదివించాలన్నారు. ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ అన్యాయానికి గురైన వారు నేరుగా పోలీస్ స్టేషన్ వద్దకు రావాలన్నారు. అనంతరం కాలనీవాసులతో సమస్యలను తెలుసుకుని పరిష్కరించారు. ఏఎస్ఐ సోమశేఖర్‌మూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ మంజునాథ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్‌గా ప్రహ్లాద



పుట్టపర్తి రూరల్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌గా ప్రహ్లాద శనివారం బాధ్యతలు స్వీకరించారు. కదిరి మున్సిపాలిటీ పని చేసే ఈయన పదోన్నతిపై ఇక్కడి వచ్చారు. ప్రజాప్రతిధులు, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బందిని కలుపుకుని మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన కమిషనర్ పేర్కొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తనిఖీ

కదిరి టౌన్: పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ శనివారం తనిఖీ చేశారు. డబ్బు ఇస్తేనే పని చేస్తారనే ఆరోపణలున్నాయని, వారం రోజుల్లో పద్ధతులు మార్చుకోవాలని ఎమ్మెల్యే సబ్ రిజిస్ట్రార్లు శిరిష, మల్లికార్జునరావును హెచ్చరించారు.

ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం సభ్యుడిగా మనోజ్

పుట్టపర్తి టౌన్: ఏపీ ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడిగా మనోజ్ పట్టణానికి చెందిన మనోజ్ నియమితులయ్యారు. ఈమేరకు శనివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల సురేష్ నియామకపత్రం అందజేశారు. ఫార్మసిస్ట్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మనోజ్ పేర్కొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ధర్మవరం రూరల్: వెంకటతిమ్మాపురం గ్రామానికి చెందిన అక్కమ్మ అనే వివాహిత శనివారం తలకు వాడే డై పౌడర్ తాగి ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆమెను ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమె భర్త వెంకటేశులు ఆటో డ్రైవర్‌గా పనిచేస్తాడు.

వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని పైలబోయల పల్లి సమీపంలో వెలసిన కనుమ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. మూలవిరాట్‌ను పుష్పాలు, తులసీమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు స్వామిని దర్శించుకుని ఫల పుష్పాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

పింఛన్ల పంపిణీ


దొన్నికోటలో పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే సింధూరరెడ్డి

నల్లమాడ: ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి శనివారం యర్రవంకపల్లి, వేళ్లమద్ది, రెడ్డిపల్లి, దొన్నికోట తదితర గ్రామాల్లో లబ్ధిదారులకు పింఛన్ మొత్తాలను అందజే శారు. దొన్నికోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే ఉపాధ్యాయురాలుగా మారి 7వ తరగతి విద్యార్థులకు పాఠం బోధించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

91 శాతం పింఛన్ల పంపిణీ

కనగానపల్లి: మండల వ్యాప్తంగా తొలిరోజు 91 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అనిల్ కుమార్ తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. నరసంపల్లి, సోమరవాండ్ల గ్రామాల్లో జరిగిన పింఛన్ల పంపిణీలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. పింఛన్ల పంపిణీలో ఎటువంటి తారతమ్యాలు లేకుండా అర్హులైన వారందరికీ అందజేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణ మాస ప్రత్యేక పూజలు


తలుపుల మండలం ఓబీఆర్‌రోడ్డులో ఆంజనేయునికి పూజలు చేస్తున్న భక్తులు


నల్లచెరువు మండలం పాలపాటిదిన్నె ఆంజనేయుడికి వెండి కిరీటాన్ని బహుకరిస్తున్న మాధవరెడ్డి దంపతులు

నల్లచెరువు: శ్రావణమాస శనివారాన్ని పురస్కరించుకుని పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు వేల సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆంజనేయ స్వామివారిని పలు రకాలైన పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. ఉప్పార్లపల్లికి చెందిన పోలం మాధవరెడ్డి, ఉషారాణి దంపతులు స్వామికి వెండి కిరాటాన్ని బహూకరించారు. ఆలయ ఈఓ రవీంద్ర రాజు దాతలను శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఆలయ అధికారులు అన్నదానం ఏర్పాటు చేశారు. డాక్టర్ కల్పనారెడ్డి సిబ్బందితో కలిసి హెల్త్ క్యాంప్ నిర్వహించారు.

గాండ్లపెంట: వేపరాల, మునగలవారిపల్లి, బొలిగుట్లపల్లి, మలమీదపల్లి, నీరుకుంట్లపల్లి తదితర గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో శ్రావణ మాస చివరి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వేపరాల ఆలయం వద్ద చెరువుముందర తండాకు చెందిన లక్ష్మేనాయక్ భక్తులకు అన్నదానం నిర్వహించారు.

తలుపుల : శ్రావణ మాసం ఆఖరి శనివారం సందర్భంగా ఓబీఆర్ రోడ్డు, గంజివారిపల్లి, కదిరి రోడ్డు, బత్రేపల్లి, మూలపల్లి, గరికపల్లి క్రాస్, ఉబ్బరవాండ్లపల్లి తదితర గ్రామాల ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.

ధర్మవరం అర్బన్: లింగశెట్టిపాళ్యంలోని ఆంజనేయస్వామి ఆలయంలో స్వామిని తులసిమాలలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. శివానగర్‌లోని కార్యసిద్ధి వీరాంజనేయస్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

బత్తలపల్లి: పోట్లమర్రి గ్రామంలో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు కొమందూరు మారుతిప్రసాద్, సాయి క్రిష్ణ ఆధ్వర్యంలో స్వామికి ఆకుపూజ నిర్వహించి భజనలు చేశారు. ముష్టూరు, మాల్యవంతం, వేల్పుమడుగు గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

అమడగూరు: శ్రావణమాస చివరి శనివారాన్ని పురస్కరించుకుని అమడగూరులోని చౌడేశ్వరీ, ఆంజనేయస్వామి, జేకేపల్లిలోని షిర్డీ సాయిబాబా, వెంకటరమణస్వామి ఆలయాలు ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణాల్లో భజనలు చేశారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

బత్తలపల్లి: శ్రావణమాసం శనివారం నాగుల చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని కోడేకండ్ల, ముష్టూరు, సంజీవపురం, అనంతసాగరం, ఎం.చెర్లోపల్లి, డి.చెర్లోపల్లి, పత్యాపురం, ఉప్పర్లపల్లి, దంపెట్ల, నెత్తివారంపల్లి, వేల్పుమడుగు, లింగారెడ్డిపల్లి, చెన్నరాయపట్నం, విశ్వనాథపురం, బత్తలపల్లి, పోట్లమర్రి, బత్తలపల్లి తదితర గ్రామాల్లో భక్తులు కుటుంబ సభ్యులతో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో నాగమ్మకు పూజలు నిర్వహించారు. నాగప్రతిమల చుట్టూ 9, 11, 41 చుట్లు ప్రకారం మొక్కుల ఆధారంగా దారాన్ని యజ్ఞోపవీతంగా భావిస్తూ నాగమ్మ, నాగరాజులకు సమర్పించారు.

నేడు పెద్దమ్మ, గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట

బత్తలపల్లి: పోట్లమర్రి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆదివారం ఎగువగేరి పెద్దమ్మ, ఈదులపల్లి గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఆలయ అర్చకులు పూజారి గంగాధర్, సహాయకులు నరసమ్మ, వీరనారప్ప, మల్లిఖార్జున, కాటమయ్య, మల్లేసు, శ్రీరాములు, తిప్పన్న మాట్లాడుతూ ఉదయం పుణ్యావచనం, త్రిశూల ప్రతిష్ఠ, అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహిస్తారన్నారు. మధ్యాహ్నం అన్నదానం ఉంటుందన్నారు.